మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 86 | శనివారం | 06 - 09 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## ఏపీ అభివృద్ధిపై కీలక చర్చ



2లో..




## నగరూరుకు అభినందనల వెల్లువ

**- భాజపా తరపున ఏకంగా రాష్ట్రం లోనే ఈ పదవిని పొందిన ఏకైక నేత**



(మన గళం,కర్నూలు సిటి) : ఏ.పి.ఎడ్యుకేషన్,వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల ఆయనను ఆ పదవిలో నియమిస్తూ భాజపా ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం పాఠకులకు విదితమే. ఈ క్రమంలో ఆయనకు బంధు, మిత్రుల నుంచి. నేతలు, వ్యాపారవేత్తలు, తదితరుల నుంచి అభినందనలు వెల్లువలా వస్తున్నాయి. భాజపా తరపున ఏకంగా రాష్ట్రం లోనే ఈ పదవిని పొందిన ఏకైక నేత కావడంతో తనను పలువురు వచ్చి,కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. పార్టీ పట్ల తనలోని నిబద్ధత,పార్టీ పటిష్టతకు, బలోపేతానికి తాను చేసిన,చేస్తున్న సేవలే ఆయనకు ఇంత పెద్ద పదవి అంది రావాడానికి దోహదపడిందనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేశారు. శుక్రవారం కర్నూలు నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో ఉన్న హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ లో ఉన్న కార్యాలయంలోని తన ఛాంబర్ లో ఆయనను పలువురు నాయకులు వచ్చి, కలిశారు. డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, శాలువా కప్పి,సన్మానించి, అభినందనలు తెలిపారు. ఆయనను కలిసిన వారిలో భాజపా నాయకుడు వేల్పుల గోపాల్, కర్నూలు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయశ్రీ,, 45వ వార్డు నాయకుడు,న్యాయవాది కోటి యాదవ్, కోడుమూరు రూరల్ మండల అధ్యక్షుడు బెస్త ఈరన్న, తదితరులున్నారు.

## నూతన క్లినిక్ ప్రారంభం

**- ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరైన డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర**
**- ఎఫ్.ఎం.క్లినిక్ ప్రగతి పథాన నడవాలని ఆకాంక్ష**






(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : కర్నూలు నగరంలో అవసరార్థులైన రోగుల కోసం ఓ నూతన క్లినిక్ అందుబాటులోకి వచ్చింది. ఎఫ్.ఎం.క్లినిక్ పేరిట శుక్రవారం నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లో ఈ క్లినిక్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుడిగా ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్టక్చర్,డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్,భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర చికిత్సలను రోగులకు అందజేస్తూ, ఎఫ్.ఎం. క్లినిక్ ప్రగతి పథాన ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, వైద్యుడు ఎఫ్.ఎం.నసీరుద్దిన్ అహ్మద్ కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది కోటి,తదితరులు పాల్గొన్నారు.

# ట్రంప్ సుంకాల నేపథ్యంలోచైనాకు దగ్గరవుతున్న భారత్

**- నూతన ప్రపంచ వ్యవస్థకు సంకేతమని వెల్లడి - అమెరికాకు సవాలుగా పుతిన్, జిన్ పింగ్ స్నేహం**

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: చైనాలో ఇటీవల జరిగిన షాంఘై కో ఆపరేషన్ సదస్సుకు సంబంధించిన ఓ ఫొటో ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఫొటో ప్రతీ అమెరికన్ వెన్నులో వణుకుపుట్టించేలా ఉందని అమెరికా రాజకీయ విశ్లేషకుడు వాన్ జోన్స్ పేర్కొన్నారు. ప్రపంచంపై ఆసియా ఆధిపత్యం చెలాయించనుందని చెప్పేందుకు ఇది సంకేతంలా కనిపిస్తోందన్నారు. షాంఘై సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా ప్రెసిడెంట్ జిన్ పింగ్ నవ్వుతూ మాట్లాడుకోవడం మీడియా కెమెరాలు బంధించాయి. ఈ ముగ్గురు నేతలూ నవ్వుతూ చేతిలో చేయి వేసుకుని మాట్లాడుకోవడం అమెరికన్లను వణికించేలా ఉందని వాన్ జోన్స్ వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల బాధిత దేశాధినేతలు ఒకే వేదికపై నవ్వులు పంచుకుని, పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్న ఫొటోలు పశ్చిమ మీడియా దృష్టిని ఆకర్షించాయి. దీనిపై వాన్ జోన్స్ సీఎన్ఎన్ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. "ఈ రోజును చారిత్రాత్మకంగా, అతిపెద్ద మలుపుగా గుర్తుంచుకుంటాం.. ఎందుకంటే, అమెరికా సుంకాల బాధిత దేశాల్లో మూడు కీలక దేశాల అధినేతలు నవ్వుతూ మాట్లాడుకోవడం వారి మధ్య మైత్రి బలపడుతోందనేందుకు సంకేతం. ఇది అమెరికాకు మంచిది కాదు. ఈ సమావేశం 'నూతన ప్రపంచ వ్యవస్థ' కు సంకేతం. ఒకప్పుడు ఇలా అమెరికా, చైనా, రష్యా మాత్రమే ఉండేవి. ఇప్పుడు మనం అందులో లేము.. అందరూ మనకు వ్యతిరేకంగా ఉన్నారు" అని ఆయన అన్నారు. పాశ్చాత్య మీడియాలో ఈ ఫొటో సంచలనంగా మారింది. అమెరికా వ్యతిరేక వర్గంగా ముద్రపడిన నాలుగు దేశాలు ఇరాన్, ఉత్తర కొరియా, చైనా, రష్యాల మొదటి సమావేశంగా విశ్లేషకులు అభిప్రాయపడినట్టు వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. 'ఈ ఫొటో జిన్‌పింగ్, పుతిన్ మధ్య ఉన్న స్నేహం అమెరికాను సవాలు చేసేలా ఉంది. సుంకాలతో ట్రంప్ భారత్‌ను దూరం చేసుకోగా.. భారత దేశం చైనాకు దగ్గరవుతోంది' అని న్యూయార్క్ టైమ్స్ వ్యాఖ్యానించింది.





## దేశంలో భారీ ఉగ్రకుట్రకు ప్లాన్

### కోటి మంది లక్ష్యంగా..

మన గళం డెస్క్ : దేశ ఆర్థిక రాజధాని ముంబైకి ఉగ్ర బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. ముంబై ట్రాఫిక్ పోలీసులకు ఫోన్ చేసిన ఓ వ్యక్తి.. నగరంలో మానవబాంబులతో దాడికి ప్లాన్ చేసినట్లు బెదిరించారు. కోటి మంది లక్ష్యంగా ఈ దాడి జరుగుతుందని.. నగరం మొత్తం దద్దరిల్లుతుందంటూ హెచ్చరించారు. ఈ బెదిరింపు కాల్‌తో అప్రమత్తమైన ముంబై పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముంబై ట్రాఫిక్ పోలీసు హెల్ప్ లైన్ నంబర్‌కు ఈ బెదిరింపు కాల్ వచ్చింది. నగరం మొత్తం దద్ధరిల్లేలా 34 వాహనాల్లో 400 కిలోల పేలుడు పదార్థాలను సిద్ధం చేసినట్లు బెదిరించారు. అనంత చతుర్దశి సందర్భంగా దాదాపు కోటి మందిని చంపేస్తామంటూ హెచ్చరించారు. ఈ ఉగ్ర బెదిరింపులతో ముంబై పోలీసులు హై అలర్ట్ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా భద్రతను పెంచినట్లు ముంబై పోలీసులు తెలిపారు. లష్కరే జిహాదీ అనే సంస్థ నుంచి ఈ బెదిరింపులు వచ్చినట్లు వెల్లడించారు.

# ఏపీ అభివృద్ధిపై కీలక చర్చ

**- హస్తినలో ప్రధాని మోదీ తో మంత్రి నారా లోకేష్ సమావేశం**
**- రాష్ట్రంలో పెట్టుబడులకు సహకరించాలని ప్రధానికి విజ్ఞప్తి**
**- ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు చేయూతనివ్వాలని వినతి**
**- విద్యా రంగ సంస్కరణలకు మార్గనిర్దేశం చేయాలని కోరిక**
**- రాష్ట్ర అభివృద్ధికి పూర్తి సహకారం ఇస్తామని ప్రధాని హామీ**
**- సెమీ కండక్టర్ యూనిట్ మంజూరుకు ప్రధానికి కృతజ్ఞతలు**



మన గళం, న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం కోరే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు హస్తినలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, రాష్ట్రంలోకి భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు కేంద్రం అండగా నిలవాలని లోకేశ్ ప్రధానిని కోరారు. ఈ సందర్భంగా, రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కొత్త పరిశ్రమల స్థాపనకు చేయూత ఇవ్వాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్రానికి సెమీ కండక్టర్ యూనిట్‌ను మంజూరు చేసినందుకు ఆయన ప్రధానమంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర విద్యా రంగంలో తాము చేపడుతున్న సంస్కరణల గురించి ప్రధానికి వివరించిన లోకేశ్, ఉన్నత విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కేంద్రం మార్గనిర్దేశం చేయాలని అభ్యర్థించారు. గడిచిన 15 నెలలుగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్రం అందిస్తున్న సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. 'వికసిత్ భారత్ – 2047' లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ కూడా భాగస్వామి అవుతుందని ఆయన స్పష్టం చేశారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది మందికి మేలు చేకూర్చినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలను కూడా ఆయన ప్రధానికి వివరించినట్లు సమాచారం. మంత్రి లోకేశ్ విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన ప్రధాని మోదీ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ భేటీ ముగింపులో, 'యోగాంధ్ర' నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను లోకేశ్ ప్రధానికి బహుమతిగా అందజేశారు.

## యుద్ధ భూమిలో సమస్యలకు పరిష్కారాలుండవు




**– ఉక్రెయిన్ పరిస్థితిపై ఐరాసలో భారత్**

మన గళం, న్యూఢిల్లీ : రష్యా – ఉక్రెయిన్ దేశాల మధ్య సుదీర్ఘకాలంగా యుద్ధం జరుగుతోంది. ఈ యుద్ధంలో రెండు వైపులా ఎంతో మంది సైనికులు ప్రాణాలు కోల్పోయారు. సామాన్య పౌరులు కూడా అసువులుబాసారు. ఈ యుద్ధానికి ముగింపు పలికేందుకు ప్రపంచంలోని చాలా దేశాలు తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో ఉక్రెయిన్‌లో శాంతిని నెలకొల్పే ఏ చర్యకైనా తమ మద్దతు ఉంటుందని ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ చెప్పారు. ఉక్రెయిన్ పరిస్థితిపై భారత్ ఆందోళన చెందుతోందని హరీశ్ తెలిపారు. యుద్ధం కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోవడం సరి కాదన్నారు. యుద్ధ భూమిలో సమస్యలకు పరిష్కారాలు లభించవని ఆయన ఉద్ఘాటించారు. సంఘర్షణను ఆపేందుకు జరిగే అన్ని ప్రయత్నాలకు భారత్ పూర్తిగా మద్దతిస్తుందని పేర్కొన్నారు. దౌత్యపరమైన మార్గాల్లోనే యుద్ధం ముగుస్తుందని తాము భావిస్తున్నామని చెప్పారు. ఇటీవల ఆ దిశగా జరుగుతున్న ప్రయత్నాలను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. యుద్ధం విషయమై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య ఇటీవల అలాస్కా వేదికగా జరిగిన సమావేశాన్ని కూడా హరీశ్ ప్రస్తావించారు. వాషింగ్టన్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో, యూరోపియన్ నేతలతో ట్రంప్ మాట్లాడిన విషయాన్ని కూడా గుర్తుచేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఈ అంశంపై పుతిన్, జెలెన్‌స్కీలతోపాటు యూరోపియన్ నేతలతో మాట్లాడినట్లు వెల్లడించారు. ఈ ప్రయత్నాలన్నీ ఫలించి కీవ్‌లో తిరిగి శాశ్వత శాంతి నెలకొంటుందని విశ్వసిస్తున్నామని చెప్పారు.

# విశాఖలో అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సదస్సు

**- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు**
**- ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాలపై చర్చ**
**- న్యాయం వేగంగా, సులభంగా అందాలన్న సీఎం**
**- వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్ అమలు చేయాలని చంద్రబాబు సూచన**




మన గళం, విశాఖపట్నం : వివాదాల పరిష్కారానికి కోర్టుల బయట ప్రత్యామ్నాయ మార్గాలను ప్రోత్సహించాలని, న్యాయవ్యవస్థలో ఆధునిక సాంకేతికతను విరివిగా ఉపయోగించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాల (ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్) ద్వారా ప్రజలకు న్యాయం మరింత వేగంగా, సమర్థవంతంగా అందుబాటులోకి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఈజ్ ఆఫ్ జస్టిస్' ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ–ఫైలింగ్, మొబైల్ ద్వారా కేసు అప్‌డేట్స్ వంటి సౌకర్యాలు కల్పించడం అత్యవసరమని స్పష్టం చేశారు. ఈ సాంకేతిక మార్పులతో న్యాయ ప్రక్రియ సామాన్యులకు మరింత చేరువవుతుందని అన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహలతో పాటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కూడా హాజరయ్యారు. వీరితో పాటు పలువురు ఇతర న్యాయమూర్తులు, సీనియర్ న్యాయ నిపుణులు ఈ సదస్సులో పాల్గొన్నారు.



## ఈ నెల 18 నుంచి ఏపీ అసెంబ్లీ

మన గళం, అమరావతి : ఈ నెల 18వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు జరుగబోతున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశాలు18వ తేదీ ఉదయం 9 గంటలకు, కౌన్సిల్ సమావేశాలు ఉదయం 10 గంటలకు మొదలవుతాయి. మొదటి రోజు సమావేశం అనంతరం రెండు సభల బిఎసి సమావేశాలు జరుగుతాయి. ఆ రోజు సమావేశాల ఏజెండా, ఎన్ని రోజులు సభలు జరగాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటారు. ఈ సారి కూడా అసెంబ్లీ సమావేశాలకు హజరు కాబోమని ఇప్పటికే వైసీపీ అధినేత జగన్ చెప్పారు. అయితే, వరుసగా 60 అసెంబ్లీ పని దినాలు హాజరుకానిపక్షంలో అనర్హత వేటు పడుతుందని ఇప్పటికే డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణంరాజు వైసీపీ నేతల్ని హెచ్చరించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

–ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు – కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



మనగళం, కర్నూలు క్రైం : కర్నూలులో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు సమైక్యతను, సమగ్రతను చాటి చెప్పారని సంతోషం వ్యక్తం చేశారు. పోలీసులకు ప్రజలు, మత పెద్దలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహకులు, యువత, అన్ని శాఖల ఉద్యోగులు అందించిన సహకారం అభినందన యమన్నారు. పోలీసులతో పాటు మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల ఉద్యోగులు ఎంతో ఐకమత్యంగా విధులు నిర్వర్తించారని, దీంతో ప్రశాంతంగా నిమజ్జనోత్సవం ముగిసిందని మరోమారు జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.



# గణేష్ నిమజ్జనోత్సవంలో కీలకంగా మున్సిపల్ యంత్రాంగం

మనగళం, కర్నూలు క్రైం : కర్నూలు నగరంలో వినాయక నిమజ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా విజయవంతంగా పూర్తయ్యాయి. కేసి కెనాల్ వినాయక ఘాట్, స్టాంటన్‌పురం నిమజ్జన స్థలాల్లో భక్తులకు ఎటువంటి అంతరాయం లేకుండా నిమజ్జనం జరగేందుకు నగరపాలక సంస్థ విస్తృత ఏర్పాట్లు చేసింది. పోలీస్, విద్యుత్ తదితర శాఖలతోపాటు మున్సిపల్ ఉద్యోగులు, సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించారని కమిషనర్ పి. విశ్వనాథ్ అభినందనలు తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులు, ప్రత్యేక పర్యవేక్షకులు సమన్వయంతో పని చేశారు. ఘాట్ల వద్ద శుభ్రత, లైటింగ్, సౌండ్ సిస్టమ్, త్రాగునీరు, మొబైల్ టాయిలెట్లు వంటి అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చారు. వినాయక ఘాట్ వద్ద 7 క్రేన్లు, స్టాంటన్‌పురం వద్ద 2 క్రేన్లు ఏర్పాటు చేశారు. 16 చోట్ల తాగునీటి పాయింట్లు ఏర్పాటు చేశారు. ప్రతి ఘాట్ వద్ద మూడు షిఫ్ట్‌ల వారీగా అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ నిర్వహించారని కమిషనర్ గుర్తు చేశారు. గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా విజయవంతం అయ్యిందని, ఇందుకు సహకరించిన పట్టణ ప్రజలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఈ సందర్భంగా కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు ట్రంప్ తీరుకు వ్యతిరేకంగా నిరసనలు

మనగళం, కర్నూలు సిటీ : అమెరికా అధ్యక్షుడు ట్రంపు విధిస్తున్న తారీఫ్ లకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 6న శనివారం పట్టణ, మండల కేంద్రంలో నిర్వహించే నిరసన కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్,సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అమెరికా అధ్యక్షుడు తనకిష్టం వచ్చినట్లు టారిఫ్ లు పెంచుతున్నా మన ప్రధాని మోడీ నిమ్మకు నీరుతున్నట్లు ఉంటున్నారని విమర్శించారు. తామే నిజమైన దేశభక్తులని గగ్గులుపెట్టే బీజేపీ పరివారం భారతదేశ ప్రజలు, రైతులపై భారాలేస్తుంటే ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఉండడంలో అర్థం ఏంటని ప్రశ్నించారు. ప్రత్యేకించి ఆంధ్ర రాష్ట్రంలో ఆక్వా రైతులకు ట్రంప్ విధించిన టారీఫ్ ల వలన చాలా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అయినా మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్టు కూడా లేదని వారు విమర్శించారు. అందువల్ల భారత దేశంపై ట్రంపు విధిస్తున్న టారీఫ్ లకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు సెప్టెంబర్ 6 తేదీన అన్ని ప్రాంతాల్లో నిరసనలు తెలియచేయాలని పిలుపునిచ్చాయి. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు.

## 15న విజయవాడ కమిషనర్ ఆఫీస్ ముట్టడి




మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరంలోని షరీఫ్ నగర్ మట్టి పని అడ్డ దగ్గర భవన నిర్మాణ కార్మిక సంఘం న్యూ సిటీ నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి మట్టి పని అడ్డ అధ్యక్షుడు దాసు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ నరసింహులు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ క్లైములకు నిధులు విడుదల చేయాలని, ప్రభుత్వాలు వాడుకున్న సంక్షేమ బోర్డు నిధులను తిరిగి బోర్డు కు చెల్లించాలని కోరుతూ సెప్టెంబర్ 15వ తేదీన విజయవాడ లో జరిగే లేబర్ కమిషనర్ ఆఫీసు ముట్టడిని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సంక్షేమ బోర్డు లో ఉన్న 4,298 కోట్ల రూపాయలను కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు పెట్టాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ ప్రభుత్వానికి ప్రస్తుతం ఉన్న చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి సంక్షేమ బోర్డు ప్రారంభించడం వల్ల వచ్చిన నష్టం ఏమిటని ప్రశ్నించారు. కాంట్రాక్టర్స్ టెండర్ వేసినప్పుడు కార్మికుల సంక్షేమం కోసం ఒక శాతం సెస్ చెల్లిస్తున్నారని, ఈ డబ్బు సంక్షేమ బోర్డులో 4,298 కోట్లు ఉన్నాయని రాజ్యసభ లో మంత్రి ప్రకటించారని గుర్తు చేశారు. ఉన్న డబ్బులు ఖర్చు పెట్టడానికి మీ కడుపు మంట ఏమిటి అని నిలదీశారు. కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే సంక్షేమ బోర్డును పునర్ ప్రారంభించాలి, కార్మికుల వ్యతిరేకతను చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నగర నాయకులు జలాలుద్దీన్, వార్డు అధ్యక్ష కార్యదర్శులు జి.మౌలాలి, కే పెద్ద మధు, అడ్డా మేస్త్రీలు శ్యామలమ్మ, కమలమ్మ, నారాయణమ్మ, ఈశ్వరమ్మ, సుశీలమ్మ, నరసింహులు, వెంకట్, రాముడు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ప్రభుత్వ పాఠశాలకు రెండు కంప్యూటర్లు



– ఎంపీ బస్తిపాటి నాగరాజు

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలకు తన ఎంపీ ల్యాడ్స్ నుంచి రెండు కంప్యూటర్లను కేటాయిస్తానని ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రంజిత బాషా తో కలిసి ఎంపీ పాల్గొన్నారు. ముందుగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లులర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ తోనే తాను ఎంపీని అయనన్నారు. ఉపాధ్యాయుడిగా పని చేసిన తనకు టీచర్ల సమస్యలు తెలుసని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఇక రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేష్ తీవ్రంగా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, డీఈఓ శ్యామ్యూల్ పాల్, జెడ్పీ సీఈఓ నాసర రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం

మన గళండోన్‌లిమండలంలోనిరేపు శనివారం యు కొత్తపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని డిగ్రీ కాలేజ్ ఫీడర్ కింద డోన్ బేతంచెర్ల నేషనల్ హైవే పనులు జరుగుతున్నందున మార్కెట్ యార్డ్, జూనియర్ కాలేజ్, రైల్వే స్టేషన్, సిపిఐ ఆఫీస్, త్రివర్ణ కాలనీ లతోపాటు పలు ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ నాగేంద్ర మరియు ఏఈ నాగేశ్వర రెడ్డి తెలియజేశారు. ప్రజలు సహకరించవలసిందిగా కోరడమైనది.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- గురువులను గౌరవించే సంప్రదాయం వర్ధిల్లాలి
- విద్యా బోధనలో ఉన్న తృప్తి మరే ఉద్యోగంలో లేదు
- రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తోంది
- జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : విద్యార్థుల భవిష్యత్తును తీర్చిద్దడం ద్వారా సమాజాభివృద్ధి లో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురు పూజోత్సవం–2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించి, భారత రాష్ట్రపతిగా సేవలు అందించి, భారతరత్నగా కీర్తింపబడిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా ఉపాధ్యాయులను గౌరవించుకోవాలన్న ఉద్దేశంతో 1962 నుండి సెప్టెంబర్ 5 వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. తల్లి, తండ్రి తర్వాత గురువును పూజించే సంప్రదాయం అనాదిగా వస్తోందని, ఈ సంప్రదాయం తరతరాలకు వర్ధిల్లాలని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. జీవితకాలంలో రోజుకు సుమారు 8 గంటలు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలల్లో గడపడంవల్ల ఒక ప్రత్యేక అనుబంధం ఏర్పడుతుందని, ఇది ఇలాగే కొనసాగాలని కలెక్టర్ తెలిపారు. విద్య మాత్రమే కాకుండా విలువలు, సమాజంలో ఎలా నడుచుకోవాలని నేర్పించడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. బడి ఈడు పిల్లలందరినీ బడిలోనే చేర్పించాలనే అంశంలో కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే ముందుందన్నారు. గత సంవత్సరం 5.15 లక్షల మంది విద్యార్థులు బడిలో ఉండగా, ఈ ఏడాది 5.22 లక్షల మంది విద్యార్థులు బడిలో ఉన్నారని తెలిపారు. ఒకటవ తరగతిలో 7200 మంది విద్యార్థులు కొత్తగా ఎన్రోల్ అయ్యారని కలెక్టర్ తెలిపారు. అలాగే 62 శాతం ఉన్న పదవ తరగతి ఉత్తీర్ణత ను సవాలుగా తీసుకొని కమిట్మెంట్ తో పనిచేసి సప్లిమెంటరీ ఉత్తీర్ణతతో 89 శాతం చేర్చడం ఉపాధ్యాయుల కృషిని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో హిందీ టీచర్ల కొరత ఉన్నదని డీఈఓ తన దృష్టికి తీసుకురాగా వర్చువల్ విధానంలో డిజిటల్ క్లాసులను నిర్వహించి 99.5 శాతం హిందీ సబ్జెక్ట్ లో ఉత్తీర్ణత సాధించామని గుర్తు చేశారు. వీటితోపాటు ఇతర సబ్జెక్టులు, నైపుణ్యాభివృద్ధి, ఐఏఎస్ ఫౌండేషన్ కోర్సులను కూడా వర్చువల్ విధానం ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యా బోధనలో ఉన్న తృప్తి మరే ఉద్యోగం లో లేదని, తాను కూడా టీచర్ కావాలని సిల్వర్ జూబ్లీ కాలేజీలో బీఈడీ చేశానని, తర్వాత మరో ఉద్యోగంలో చేరినందువల్ల టీచర్ కాలేకపోయానని, అయినప్పటికీ బోధన పట్ల ఉన్న మక్కువతో డిగ్రీ విద్యార్థులకు గణితం బోధించానని, ఏడాది పాటు డీఎస్సీ విద్యార్థులకు కోచింగ్ ఇచ్చానని కలెక్టర్ పేర్కొన్నారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఎంపీ లాడ్స్ నిధుల నుండి కర్నూలు పార్లమెంట్ పరిధిలోని ప్రతి పాఠశాలకు రెండు కంప్యూటర్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని, ఉపాధ్యాయులు ఇచ్చిన స్ఫూర్తి,, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య వల్ల తాను 45 ఏళ్లకే ఎంపీ స్థాయికి చేరుకున్నానని ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 15 ఏళ్ల కిందట తాను కాంట్రాక్ట్ లెక్చరర్ గా పని చేశానని, విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంత కీలకమో తనకు తెలుసునని ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తూ విద్యారంగంలో ఎన్నో మార్పులు తెస్తున్నారని, ఢిల్లీకి వచ్చినపుడు కేంద్రమంత్రులతో, ఎంపీ లతో విద్యా వ్యవస్థకు సంబంధించిన సమస్యలు, నైపుణ్యాల పెంపు, విద్యాభివృద్ధిపై చర్చించడం జరుగుతోందని ఎంపీ తెలిపారు. డీఎస్సీ లో జిల్లాకు రాష్ట్రంలోనే అత్యధికంగా దాదాపు 2,700 టీచర్ పోస్టులను భర్తీ చేయడం జరుగుతోందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ఇదివరకే ముఖ్యమంత్రి తో ఈ అంశంపై చర్చించామని మంత్రి తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఉపాధ్యాయులు ఆదర్శప్రాయులు, మార్గదర్శకులు అని కొనియాడారు. మాతృ దేవో భవ, పితృ దేవో భవ, ఆచార్య దేవో భవ అని పెద్ద స్థానాన్ని గురువులకు ఇవ్వడం జరిగిందని, ప్రతి ఒక్కరూ గురువులను గౌరవించాలని సూచించారు. గురువులు నేర్పిన క్రమశిక్షణ, విద్యా బుద్ధుల వల్లనే మనం ఈ స్థానానికి చేరుకున్నామని గుర్తుంచుకోవాలన్నారు. మట్టిలోని మాణిక్యాలైన విద్యార్థులను వెలికి తీసేది ఉపాధ్యాయులేనని, శిలలను శిల్పాలుగా తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులు అని ఎమ్మెల్యే ప్రశంసించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు చేశారని తెలిపారు. డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, 17వ వార్డు కార్పొరేటర్ పద్మలతారెడ్డి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ వెల్ఫేర్, దేవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతి, రాష్ట్ర బొందిలి వెల్ఫేర్, దేవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధారానగర్ విక్రమ్ సింగ్, డిఇఓ శామ్యూల్ పాల్, జడ్పీ సీఈవో నాసర రెడ్డి సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకం అని ప్రశంసిస్తూ ప్రసంగించారు. అనంతరం 31 మంది ఉపాధ్యాయులకు 14 మంది ఇంటర్మీడియట్ విద్య ధ్యాపకులకు కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు,ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా సన్మానం చేశారు.





# ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యనందించాలి

**- రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్**




మనగళం, నంద్యాల : ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం - 2025 కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్ నందు అత్యంత ఘనంగా నిర్వహించారు. మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, డీఈవో జనార్దన్ రెడ్డి, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జయంతి సందర్భంగా ముఖ్య అతిథులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఈసారి పదవ తరగతిలో నంద్యాల జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండేటట్లు చూడాలన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతితల్లికీ ఆర్థిక



సహాయం అందించి తద్వారా వారి పిల్లలకు ఆర్థిక సమస్యలు తలెత్తకుండా వారి విద్యాభ్యాసం కొనసాగించేందుకు తల్లులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నా అందరికీ ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకం ద్వారా ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున మంజూరు చేయడం జరిగిందన్నారు. మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. ఉపాధ్యాయులు టెక్నాలజీని మన గుప్పెట్లో పట్టుకొని విద్యార్థులకుఆన్లైన్ క్లాసెస్ చెప్పి విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దాలన్నారు. మెగా డీఎస్సీలో 2600 మంది అభ్యర్థులు కర్నూలు, నంద్యాల జిల్లా అభ్యర్థులు ఉండడం మనమంతా ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఈ యాక్టివిటీస్ ఉంటే లీడర్షిప్ క్వాలిటీ బాగా పెరుగుతాయి పది మందిలో కలిసి ఏ విధంగా మాట్లాడాలి అని తెలుస్తుందన్నారు. విద్యాశాఖ ప్రతి పాఠశాలలో కూడా కంప్యూటర్ నాలెడ్జి తో పాటు ఒక రీడింగ్ కూడా బాగా అలవాటు చేయాలన్నారు. నేను మొదటి పోస్టింగ్ విజయనగరం జిల్లాలో చేసినప్పుడు ఆఫీస్ ముందు ఒక పెద్ద హోర్డింగ్ పెట్టి అందులో విద్యాభివృద్ధికి సంబంధించిన మంచి మంచి సూక్తులు రాయించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి మంచి సూక్తులు గోడలపై రాయించాలని సూచించారు.


# వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానించిన టీజీ

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరంలోని కర్నూలు క్లబ్ లో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో రాగమయిరి బిల్డర్స్ అధినేత కేజే రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు సుధీర్, గంగాధర్, విజయ్ కుమార్ , సేక్షావలి, నాగరత్నమయ్య, చంద్రశేఖర్, చిన్న సుంకన్న, వంశీ, నాగ శ్రీనివాసులు, సువర్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన విజయభాస్కర్ రెడ్డి, మహబూబ్ సుభాని, విజయ జ్యోతి ,పద్మలత, లక్ష్మయ్య ,చంద్రశేఖర్, నాగన్న ,వెంకట్ ,ప్రతాప్ ను అవార్డుతో పాటు మెమొంటో అందజేసి సన్మానించారు. అనంతరం టీజీ వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువులకే దక్కిందని, అంతటి విశిష్టమైన ప్రాధాన్యత ఉపాధ్యాయులకు ఉందని చెప్పారు. ఉపాధ్యాయులలో ప్రధానంగా వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకమైంది అన్నారు. ఉపాధ్యాయుడుగా పనిచేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ రాష్ట్రపతి స్థాయికి చేరి ఉపాధ్యాయుల ప్రతిష్టను ఎంతో పెంచారని వివరించారు. గతంతో పోలిస్తే ఉపాధ్యాయులు ఇటీవల కాలంలో కొంతమంది రాజకీయాల వైపు వెళ్తున్నారని, వారి వల్ల సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్న గౌరవం తగ్గే అవకాశం ఉందని చెప్పారు. అలాంటి పరిస్థితులు లేకుండా మారాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. విద్యార్థులు చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా సమాజంలో బాధ్యత గల పౌరులుగా ఎదిగేలా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఇక ఉపాధ్యాయుల వేతనాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ ఉద్యోగం పొందిన ఉపాధ్యాయులతో పోలిస్తే ప్రైవేట్




రంగంలో ఉన్న ఉపాధ్యాయులకు చాలామందికి తక్కువ వేతనాలు వస్తున్నాయని, ప్రతిభ ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల వేతనాల్లో ఇలాంటి తారతమ్యం లేకుండా చేస్తే బాగుంటుందని తెలిపారు. అనంతరం రాగమయురి బిల్డర్స్ అధినేత కే.జే .రెడ్డి తదితరులు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని చెప్పారు. విద్యార్థులను దేశాలకు ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు.

# నందీశ్వరస్వామివారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : ఈ రోజు (05.09.2025) త్రయోదశి సందర్భంగా నందీశ్వరస్వామి వారికి పరోక్షసేవగా విశేషార్చన జరిపించబడుతోంది. ప్రతీ మంగళవారం రోజున మరియు త్రయోదశిరోజులలో దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. అయితే ప్రతి నెలలో కూడా త్రయోదశి రోజులలో అనగా శుద్ధ త్రయోదశి మరియు బహుళ త్రయోదశి రోజులలో భక్తులు నందీశ్వరస్వామివారి పూజను పరోక్షసేవగా జరిపించుకునే అవకాశం కూడా కల్పించబడింది. కాగా ఈ రోజు మొత్తం 25 మంది భక్తులు పరోక్షసేవగా ఈ నందీశ్వరస్వామి విశేషపూజను జరిపించుకుంటున్నారు. ఈ పరోక్షసేవలో తెలుగురాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రల నుండి కూడా. భక్తులు ఈ విశేషపూజను నిర్వహించుకుంటున్నారు. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతోంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతోంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది.కాగా త్రయోదశి రోజున జరిపించబడే నందీశ్వరస్వామివారి పరోక్షసేవకు భక్తులు ఆన్లైన్ ద్వారా రూ.1,116/-లను సేవారుసుముగా చెల్లించాల్సి ఉంటుంది.

చెల్లింపు చేయవచ్చు.



నందీశ్వరస్వామివారి ఆరాధన వలన సంతానంలేనివారికి సంతానం కలుగుతుందని, సమస్యలు తొలగి సుఖసంతోషాలు కలుగుతాయని, ఋణబాధలు తీరుతాయని, అనారోగ్యం తొలగి ఆరోగ్యం చేకూరుతుందని, కష్టాలు నివారించబడతాయని, మానసిక ప్రశాంతత చేకూరుతుందని పండితులు పేర్కొంటున్నారు. అదేవిధంగా ఈ స్వామికి నానబెట్టినశనగలను సమర్పించడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. అందుకే ఈ స్వామివారికి శనగలబసవన్న అనే పేరు కూడా ప్రసిద్ధంగా ఉంది. ఈ పరోక్షసేవ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించేందుకు వీలుగా ప్రసార వివరాలు, ప్రసారాల సమయం మొదలైనవాటిని ఎప్పటికప్పుడు సేవాకర్తలకు తెలియజేయడం జరుగుతున్నది. సేవాకర్తలేకాకుండా భక్తులందరు కూడా వీటిని శ్రీశైలటి.వి / యూ ట్యూబ్ ద్వారా వీక్షించవచ్చును. కావున భక్తులందరు కూడా ఈ పరోక్షసేవను సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాము.

# ముగిసిన గణపతి నవరాత్రోత్సవములు





మనగళం శ్రీశైలం : వినాయకచవితిని పురస్కరించుకుని ఆగస్టు 27వ తేదీన ప్రారంభమైన గణపతి నవరాత్రోత్సవాలు ఈ రోజు (05.09.2025)తో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమంలో భాగంగా శ్రీ స్వామివారి యాగశాలలో పూర్ణాహుతి జరిపించబడింది. ఈ ఉత్సవాలలో ప్రతిరోజు రత్నగర్భగణపతిస్వామివారికి, సాక్షిగణపతిస్వామివారికి, యాగశాలలో నెలకొల్పిన పంచలోహ వరసిద్ధి వినాయకస్వామివారికి, సాక్షిగణపతి ఆలయములో నెలకొల్పిన మృత్తికా గణపతికి వ్రతకల్పపూర్వకపూజలు, మండపారాధనలు, ఉపనిషత్ పారాయణలు, జపానుష్ఠానాలు, గణపతి హోమం, సాయంకాలపూజలు జరిపించబడ్డాయి. కాగా పూర్ణాహుతి కంటే ముందుగా స్వామివారి ఆలయములోని రత్నగర్భగణపతి స్వామివారికి అలాగే సాక్షిగణపతిస్వామివారికి, మృత్తికా గణపతివారికి ప్రత్యేకపూజలు జరిపించబడ్డాయి. ఈ పూజల తరువాత యాగశాలలో నెలకొల్పబడిన పంచలోహవరసిద్ధి వినాయకస్వామివారికి కూడా విశేష పూజలు జరిపించబడ్డాయి. అనంతరం లోకకల్యాణం కోసం జపాలు, నిత్యహోమ బలిహరణలను చేసి గణపతిహోమం, జయాదిహోమం జరిపించబడింది. తరువాత పూర్ణాహుతి, వసంతోత్సవం, అవబృథం కార్యక్రమాలు జరిపించబడ్డాయి. పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు పలు సుగంధద్రవ్యాలు మొదలైన ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా సమర్పించి పూర్ణాహుతి కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగింది. తరువాత జరిగిన అవబృథంలో వరసిద్ధి వినాయకస్వామి పంచలోహమూర్తికి ఆలయ ప్రాంగణంలో గల మల్లికాగుండంలో వైదిక శాస్త్రోక్తంగా స్నపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో అధికారులు, అర్చకులు, వేదపండితులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు. మృత్తికాగణపతికి నిమజ్జనోత్సవం గణపతి నవరాత్రతోత్సవాల సందర్భంగా సాక్షిగణపతి ఆలయంలో నెలకొల్పబడిన మృత్తికా గణపతిస్వామి వారికి ఈ రోజు (05.09.2025) నిమజ్జనోత్సవం జరిపించబడుతోంది. ఈ సందర్భంగా మృత్తికాగణపతికి విశేషంగా పూజాదికాలు జరిపించబడ్డాయి.

# యూకే వీరేంద్రకు అభినందనల వెల్లువ



మనగళం, ఎమ్మిగనూరు : టీడీపీ ఎమ్మిగనూరు టౌన్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికైన యూకే వీరేంద్రకు అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా యూకే వీరేంద్రకు 19వ వార్డుకు చెందిన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. 19వ వార్డు టీడీపీ నాయకులు కే. రాముడు, ఉరుకుందు, బుజ్జి, రామకృష్ణ, తిమ్మరాజు, ఉసేని, రవిచంద్ర,షేక్ సాబ్, ప్రసాద్, యు వీరేష్, నాగరాజు,వీరేష్ తదితరులు యూకే వీరేంద్రకు అభినందనలు తెలిపారు. వీరేంద్ర ఆధ్వర్యంలో టీడీపీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. యూకే వీరేంద్రకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిని కలిసిన నాగముని



మనగళం, కల్లూరు : పాణ్య%శీ% ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ గా ఎన్నికైన అడ్వకేట్ నాగముని మర్యాదపూర్వకంగా కలిశారు. డైరెక్టర్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు ఈ సందర్భంగా నాగముని కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేకు శాలువా కప్పి సత్కరించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

అమెరికాను కట్టడి చేయలేమా!

భారత్‌లో ఆనాటి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీనే మించిపోయింది ఈనాటి అమెరికా సామ్రాజ్యవాదం. మన దేశాభివృద్ధికి మన పాలకులు అనుసరించే ఆర్థిక అభివృద్ధి, సంరక్షణ విధానాలను ప్రశ్నించేందుకు, ఎదిరించేందుకు అమెరికా ప్రెసిడెంట్ ఎవరు? వ్యవసాయం, పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ మొదలైన ప్రాథమిక రంగాల నుంచి పారిశ్రామిక రక్షణ రంగాల వరకు మనం చేపట్టే విధానాలను ఎప్పుడూ వ్యతిరేకించడమేనా? అమెరికా పని. ఇలాంటి బెదిరింపులకు భారత్ లొంగకుండా స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకోవాలి. జాతీయవాదంతో మనం వలస పాలనను పారదోలినట్టు ఈ సామ్రాజ్యవాదుల నయా వలస పాలనను కూడా పారదోలాలి. అమెరికాలో 50 లక్షల మంది ఇండియన్ అమెరికన్లు ఆ దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారని తరచూ అభినందిస్తూ ఉంటారు. వీరు పెద్ద టెక్ సంస్థలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫైనాన్షియల్ సంస్థలను నడుపుతున్నారు. విద్యా విధాన నిర్ణయాత్మక సంస్థల్లో కీలక పదవుల్లో ఉన్నారు. అమెరికాకు మనవాళ్లు ఇంత చేస్తున్నా.. ఇండియా పట్ల అమెరికా వ్యవహరిస్తున్న తీరు చూసి వారికి విచారం వేయడం న్యాయమే కదా!

అమెరికా తాను ఆపాదించుకున్న ప్రపంచ పెద్దన్న పెద్దరికంతో తాను విశ్వసనీయ భాగస్వామిగా గుర్తించాలంటే అమెరికా కనుసనాల్లో ఉండాల్సిందేనా? వ్యతిరేకిస్తే నియంతగా వ్యవహరిస్తారా? భారతదేశపు మార్కెట్ చాలా పెద్దదని అమెరికాకు తెలుసు. అమెరికాతో మనం శాస్త్ర సాంకేతిక రంగాలలో పోటీ పడుతున్నామని కూడా తెలుసు. మన మానవ వనరులు అమెరికా దేశాభివృద్ధికి ఎలా తోడ్పడుతున్నాయో తెలుసు.. మన ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలు, విద్యావంతులు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్‌గా, డాక్టర్స్‌గా ఇతర సేవా రంగాలు, అమెరికా శాస్త్ర సాంకేతిక రంగాలలో తోడ్పడుతున్నారు. మార్కెట్ రీత్యా గాని మానవ వనరుల అభివృద్ధి పరంగా గాని భారతదేశం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. అయితే పటిష్టవంతమైన ఆర్థిక విధానాలు, ప్రభుత్వ నియంత్రణ లేనందున స్వయం పోషకత్వంలో చైనా లాగా మనం నిలదొక్కులేకపోతున్నాం. సామ్యవాద తరహా సమాజం నుంచి పెట్టుబడిదారి సమాజం వైపు అడుగులు వేశాం. దీనివలన ప్రపంచ పెట్టుబడిదారీ దేశాల కనుసనల్లో ముఖ్యంగా అమెరికా విధానాలకు లోబడిపోయే పరిస్థితి ఏర్పడింది.

78 సంవత్సరాలుగా అనేక సందర్భాలలో అమెరికన్ సామ్రాజ్యవాదం తన ఆదేశాలను పాటించాలని ఇండియా ను బెదిరిస్తుంది. బ్రిటిష్ రాజ్యం నుంచి బిలినియర్ల రాజ్యం వైపుగా భారత్ ఇప్పటికే పునాదులు వేసుకున్నది. ఎందుకంటే మన పెట్టుబడిదారీ వర్గం ఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో మమేకమైపోయింది. బడా బుర్జువా వర్గ ప్రయోజనాలను నెరవేరుస్తున్న ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలను, దేశాభివృద్ధిని ఆర్థిక వ్యవస్థ స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకో గలదా? అగ్రరాజ్యం అని చెప్పుకునే అమెరికా తమ పెట్టు బడిదారులను ప్రోత్సహించి ప్రపంచ పెట్టుబడిదారులను నియంత్రించే పరిస్థితి ఉన్నది. నేడు ప్రభుత్వ పాలన పెట్టు బడిదారీ కనుసన్నల్లో కాకుండా ప్రజలను శాస్త్ర సాంకేతిక రంగాలలో మమేకం చేసి వస్తు ఉత్పత్తి చేస్తే ఎవరికీ ఏమీ మనం తీసిపోం. చైనాలో చాలామంది మంత్రులు శాస్త్ర సాంకేతిక రంగాలలో నిష్ణాతులు కావడం వలన అక్కడ ప్రజలు పాలన ఉత్పత్తి ప్రపంచ పోటీని తట్టుకొని అగ్రరాజ్యం అమెరికాను కూడా భయపెడుతున్నది. అటువంటి ప్రభుత్వాలు మనకు ఏవి? నరేంద్ర మోడీ, నెహ్రూ మాదిరి కాకుండా ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహిస్తున్నారు. పారిశ్రామిక విధానాలలో అడ్డంకులు లేకుండా చేస్తున్నారు. కీలకమైన ఖనిజాలు, ఎలక్ట్రానిక్స్, రక్షణ ఎరువులు, తదితర రంగాలు అభివృద్ధి కోసం మనం ప్రయత్నం చేయాలని 79వ స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో ప్రస్తావించారు. ఇది నెహ్రూ విధానాల కన్నా భిన్నమైనది. స్వావలంబన దిశగా మనదేశం అభివృద్ధి చెందాలంటే స్వదేశీ మార్కెట్‌ను సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వం అభివృద్ధి చేయాలి. ప్రపంచ మార్కెట్‌ను ఎదుర్కోవడానికి ఏం చేయాలో ప్రణాళిక రూపకల్పన జరగాలి. ఇప్పుడు అగ్రరాజ్యాన్ని సవాల్ చేసే రీతిలో అభివృద్ధి మన దేశంలో జరగాలి. స్వావలంబనకు భారత్ ఇప్పుడు తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటుంది. ఆ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి సామ్రాజ్యవాద పెత్తనం నుండి మన దేశం బయటపడాలి. అమెరికా చేస్తున్న ఎలాంటి బెదిరింపులకు భారత్ లొంగకుండా స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకోవాలి. జాతీయ వాదంతో మనం వలస పాలన పారదోలినట్టు ఈ సామ్రాజ్యవాదుల నయా వలస పాలన కూడా పారదోలాలి. దేశాన్ని గ్లోబలైజేషన్ అనగా అమెరికా, యూరోప్ దేశాలపై ఆధారపడే ప్రభుత్వ విధానాల నుంచి తప్పించి స్వయం పోషకత్వ విధానాల వైపు ప్రభుత్వ విధానాలు ఉండాలి. ప్రపంచ ఆర్థిక రంగం ఎదుర్కొంటున్న ఈ సుంకాల వలయం నుంచి బయటకు రావాలంటే మన సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రాధాన్యత ఇవ్వాలి. మరలా వలస పాలనకు వ్యతిరేకంగా ఆనాడు విదేశీ వస్త్ర బహిష్కరణ చేసి, స్వదేశీ వస్త్రాలైన ఖాదీ ధరించినట్లుగా ప్రస్తుతం భారతీయులు తయారు చేసిన వస్తువులనే కొనుగోలు చేయాలని మనం గుర్తించాలి. ముందుగా మన అవసరాలు తీర్చుకోవాలి. విదేశీ ఉత్పత్తులపై ఆధారపడకుండా చూసుకోవాలి. దేశ ఆర్థిక వ్యవస్థ స్వయం పోష కత్వానికి ప్రాధాన్యతనివ్వాలి.

# ఘనంగా మిలాద్ నబి పండుగ వేడుకలు

**– ప్రతి ఒక్కరు సోదరభావంతో సన్మార్గంలో నడవాలి– పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ హుస్సన్ సాహెబ్**





మన గళం బనగానపల్లె : ముస్లింలు తమ ఆరాధ్యదైవం గా భావించి ఆరాధించి,గౌరవించే ముహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం బనగానపల్లె పట్టణంలో ముస్లింలు మిలాద్-ఉన్-నబీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం 10 గంటలకు నవాబు కూడలి వద్ద శ్రీ దస్తగిరి స్వామి దర్గా నుంచి ముస్లింల మతగురువు, దస్తగిరిస్వామి దర్గా (జండేవాలే సాహెబ్) పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ హుస్సేన్ సాహెబ్, సయ్యద్ అదిల్ హుస్సేన్ సాహెబ్ వారి కుటుంబసభ్యులు పెద్ద సంఖ్యలో ముస్లింలు వెంటరాగా దర్గా నుంచి ఊరేగింపుగా బయలుదేరి పాంచ్ కమాన్ మజీద్ చేరుకున్నారు. ఈ ఊరేగింపులో ముస్లింలు పెద్ద ఎత్తున భక్తిగీతాల మధ్య వాహనాలపై ముస్లింల పవిత్ర ప్రార్థనామందిరాలైన మక్కా,మదీనా పోలిన నమూనాలు ప్రదర్శిస్తూ పెట్రోలు బంక్, ఆస్థానం, పాత పోలీస్ స్టేషన్, పాతబస్టాండ్ మీదుగా జుర్రేరు గట్టున ఉన్న పాంచ్ కమాన్ మజీద్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకున్నారు. ఊరేగింపులో చిన్న పిల్లలు,యువత ఉత్సాహంగా పాల్గొని ప్రవక్త జన్మదినాన్ని అత్యంత వైభవంగా జరిపారు. పలుచోట్ల స్వీట్లు పంపిణీ చేశారు, ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని పలుచోట్ల పెట్రోల్ బంక్ కూడలివద్ద ముస్లిం సోదరులకు బిస్కట్ ప్యాకెట్లు అందచేసి ప్రవక్త జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాంచ్ కమాన్ మజీద్ వద్ద ఏర్పాటుచేసిన వేదిక వద్ద పీఠాధిపతి సయ్యద్ అబ్దుల్ హుస్సన్ సాహెబ్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచానికి శాంతి, సౌభ్రాతృత్వాలను సోదరభావాన్ని బోధించారని గుర్తు చేశారు. వారి మార్గంలో పయనిస్తూ ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం ప్రార్థించాలని సూచించారు. మహమ్మాద్‌ప్రవక్త జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడుస్తూ వారి బోధనలు సార్థకం చేయాలని కోరారు.

# జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఎంపికలో అవకతవకలు



మన గళండోన్ జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఎంపిక కోసం గౌరవ పాఠశాల విద్యా కమిషనర్ అమరావతి ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం అప్లై చేసుకోవడం జరిగినది. అప్లై చేసిన వారిలో . విశ్వనాథ్, సుధాకర్, షేక్షావలి, . రవికుమార్ ఉన్నారు. వీరి అప్లికేషన్స్ తనిఖీ చేసిన అధికారులు కమిషనర్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం కాకుండా . విశ్వనాథ్ కు ఏకపక్షంగా మార్కులు కేటాయించి అవకతవకలకు పాల్పడ్డారు. ఈ విశ్వనాథ్ గారు పర్సనల్ స్పోర్ట్స్ అచీవ్మెంట్ నందు 2023 లో రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీ టోర్నమెంట్లో పాల్గొన్నట్లు నకిలీ సర్టిఫికెట్స్ చూపించి మార్కులు పొందారు కానీ ఒక ఉద్యోగి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనాలంటే జిల్లా విద్యాశాఖ అధికారి పర్మిషన్తో ఆడి ఉండాలి అలాగే డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి అనుమతినైనా పొంది ఉండాలి కానీ అటువంటి ఆదేశాలు లేకుండా ఆడడమే కాకుండా ఆ నకిలీ సర్టిఫికెట్ సమర్పించి మార్కులు పొందినాడు అలాగే రాష్ట్ర స్థాయి పోటీలను ఆర్గనైజ్ చేయకుండా చేసినట్లు ఆర్గనైజ్ సెక్రెటరీ విధులు నిర్వహించినట్లు చూపించి 4 పాయింట్స్ వేయించుకున్నాడు. అలాగే తన స్కూల్లో ఒక క్రీడాకారుడు సాధించిన అత్యుత్తమ సర్టిఫికెట్స్ మార్క్స్ మాత్రమే కేటాయించాలి కానీ ఒక క్రీడాకారునికి రెండు మూడు విభాగాల్లో మార్క్స్ వేయించుకున్నాడు. ఈ అప్లికేషన్లను వెరిఫై చేయకుండా వారికి కావలసిన వ్యక్తికి అత్యధిక మార్కులు వేసి అప్లికేషన్ ని ఫార్వర్డ్ చేయడం జరిగింది కావున జిల్లా విద్యాశాఖ అధికారి మరియు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ సార్ గారు ఈ అప్లికేషన్ వెరిఫై చేసినటువంటి సభ్యుల పైన కూడా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. మరొకసారి ఈ అప్లికేషన్స్ పరిశీలించి నకిలీ సర్టిఫికెట్స్ సమర్పించిన వారిని తొలగించి న్యాయంగా అత్యధిక పాయింట్స్ సాధించినటువంటి వ్యక్తులను జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీగా నియమించాలి.

# టమోటా మార్కెట్ రైతుల గోడు వినిపించదా ప్రభుత్వానికి రైతు సుధాకర్ ఆవేదన



మనగళంప్యాపిలిలివెంగళాంపల్లి గ్రామ రైతు వేల్పుల సుధాకర్ ఆవేదన గత నెల రోజుల నుంచి దళారులు. టమోటో మార్కెట్లో టమోటాలు విక్రయిస్తున్నాడు. విక్రయిస్తున్న రోజు నుంచి వేలంపాటలో గంపలు తగ్గించి పాడడంతోపాటు, పాడిన అమౌంటులో 50రూ తగ్గించి ఇవ్వడం జరుగుతుంది. ఇన్ని రోజులు సర్దుకున్నారు కానీ ఈ రోజు రైతువి కనీసం 60 రూపాయల కన్నా తీసుకోకుండా సరుకు ను వెనక్కి తీసుకువెళ్లాలి చెప్పారు.. జరిగింది. ఇన్నాళ్లు చేసిన దోపిడీ కన్నా ఈరోజు 60, 70 రూపాయలు ఏమీ తక్కువ ఏం కాదని, రైతు గొడవపడి టమోటా పండ్లను మార్కెట్లోనే కింద పడి వేయడం జరిగింది. మార్కెట్ యాజమానులు ఈ విషయాన్ని గమనించి కనీసం రవాణా, కూలి ఖర్చులైనా ఇప్పిస్తారని. పాత్రికేయులకు రైతు ఆవేదన.. విన్నపించుకుంటున్నాను.

# సీఎం చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి

**– అశోక్ శిలా శాసనాలను పర్యాటక కేంద్రంగా మారుస్తాం**
**– ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్**





ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ పేర్కొన్నారు. పత్తికొండ మండలం దేవకుంట గ్రామం 70 లక్షలు, తుగ్గలి మండలంలోని జొన్నగిరి గ్రామ సమీపంలోనే దక్షిణ భారతదేశంలో ప్రఖ్యాతిగాంచిన అశోక్ శిలా శాసనాలకు రూ 90 లక్షల తో నిర్మించిన సిసి రోడ్డు ను శు క్రవారం ఎమ్మెల్యే కెఈ శ్యాం కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు, అధికారులు ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ కు మేళ తాళాలు ,డ్రమ్స్ వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో ఎంతో ప్రఖ్యాతగాంచిన అశోక్ శిలా శాసనాలను సందర్శించేందుకు వచ్చే పర్యాటకులకు సౌకర్యం కల్పించేందుకు రూ 90 లక్షలతో సిమెంట్ రోడ్డు వేయించడం జరిగిందన్నారు. దక్షిణ భారతదేశంలో అశోక శిలాశాసనాలు ఎంతో చరిత్రత్మక శాసనాలు అని, ఇక్కడికి వచ్చే పర్యాటకులకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అలాగే దేవకుంట కు 70 లక్షల రూపాయల తో %ఎఎ% రోడ్ వేయించడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,నాయకులు మండల తదితరులు పాల్గొన్నారు.



## కృష్ణాపురం గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమం

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు మండలం కృష్ణాపురం గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జెండా ఆవిష్కరణ కార్యక్రమం, గ్రామ %వీ=ూూ% ప్రెసిడెంట్ మల్లెపూగు లాలు మరియు కోడుమూరు మండల అధ్యక్షులు సపోగు నగేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో %మీూూ% రాష్ట్ర నాయకులు ఆంధ్రయ్య ముఖ్య అతిధిగా పాల్గొని జెండా ఎగురావేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానేత బలహీన వర్గాల ఆశాజ్యోతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు కోడుమూరు మండలం కృష్ణాపురం గ్రామంలో జెండావిష్కరణ జరిగిందన్నారు. బోధించు సమీకరించు పోరాడు అనేటటువంటి లక్ష్యంతో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎంతోమంది బలిదానాలు ఆత్మహత్యలు నిర్బంధాలు నడుమ ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని ఆంధ్రయ అన్నారు అదే క్రమంలోని సామాజిక సేవలో భాగంగా వితంతువులకు, వృద్దులకు, వికలాంగులకు పెన్షన్లు సాధించుకోవడంలో ఎమ్మార్పీఎస్ కీలక బాధ్యత వహించిందని అన్నారు ఆరోగ్యశ్రీ కూడా సాధించుకోవడం వలన మాదిగల తో పాటు అన్ని కులాలు కూడా కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యము ఉచితంగా జరుగుతుందని అన్నారు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పనిచేస్తున్నందుకు ఈ సందర్భంగా కృష్ణాపురం గ్రామంలోని ఉద్యోగస్తులు పెద్దలకు మహిళలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో



కోడుమూరు మండల అధ్యక్షులు సపోగు నగేష్ మాదిగ %వీజుఖీ% నాయకులు ఎల్లప్ప, మద్దిలేటి, సుధాకర్, వెలుగు ఎల్లప్ప, %మీూూ% జిల్లా నాయకులు లక్ష్మన్న, కట్టెల రాజు, రత్నం, కోడుమూరు %వీ=ూూ% పట్టణ అధ్యక్షులు బి. సి. రాజు, ఉపాధ్యక్షులు రాము, విద్యార్థి నాయకులు కృష్ణాపురం గ్రామ పెద్దలు, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అంగన్వాడీలు పోరాటాలకు సిద్ధం కావాలి-ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్




మన గళం గూడూరు: అంగన్వాడి కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి నిర్మల గారు అన్నారు,, కోడుమూరు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కమిటీ మహాసభ గూడూరు లోని వాసవి కళ్యాణ మండపంలో యూనియన్ నాయకులు అనంతమ్మ, సుజాత, రత్నమ్మ, సూలమ్మల అధ్యక్షతన జరిగింది,,, ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి,నిర్మల మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో దాదాపు 42 రోజులపాటు అంగన్వాడి కార్మికులు సమ్మె చేసిన నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కనీసం హామీలు కూడా ఇవ్వలేకపోయాడన్నారు సమ్మె సందర్భంగా ప్రస్తుత కూటమి నాయకులు అంగన్వాడీల సమ్మె శిబిరాల దగ్గరకు వచ్చి తాము అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు దాటుతున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కరించలేకపోవడం సిగ్గుచేటని, సమస్యలు పరిష్కరించకపోగా అంగన్వాడీలను రకరకాల యాప్లు తెచ్చి పనిభారాన్ని పెంచిందని, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఐసిడిఎస్ కు నిధులు ఇవ్వకుండా చేతులు దులుపుకున్నదని, దేశంలోని సంపదను అంబానీ అదానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి కార్మికులు సాధించుకున్న 44 రకాల చట్టాలను మార్పు చేసి నాలుగు లేబర్ కోడ్ లను చేయడానికి పూనుకున్నదని లేబర్ కోడ్ ల రద్దు కోసం, అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ లందరూ పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు,, అనంతరం అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రేణుక, సిఐటియు గూడూరు డివిజన్ కార్యదర్శి జే,మోహన్, కోడుమూరు సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు గఫూర్మియా, జిపి ఈరన్నలు మాట్లాడుతూ గత ప్రభుత్వం అంగన్వాడీల పట్ల అశ్రద్ధ వహించి తగిన మూల్యం చెల్లించుకుందని, ప్రస్తుత ప్రభుత్వం అంగన్వాడీలకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తుందని, యాప్ ల పేరుతో పని భారం పెంచి అంగన్వాడి కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నదని, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించమంటే కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నదని, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకపోతే అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని వారు హెచ్చరించారు అనంతరం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కోడుమూరు ప్రాజెక్టు నూతన కమిటీ ని మహాసభలో ఎన్నుకోవడం జరిగింది ప్రాజెక్టు అధ్యక్షురాలుగా గూడూరు బి,సుజాత, కార్యదర్శిగా కోడుమూరు సులమ్మ, ఉపాధ్యక్షురాలుగా రేణుక, వరలక్ష్మి, అరుణ, సహాయ కార్యదర్శిగా మహేశ్వరి, రత్నమ్మ, అరుణ, కోశాధికారిగా ఇందుమతి, లతోపాటు 25 మందితో ప్రాజెక్టు కమిటీని మహాసభలో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

కార్యక్రమంలో అంగన్వాడీ కార్మికులు సునంద, సుబ్బమ్మ, వరలక్ష్మి, మేరీ, కృష్ణవేణి, భాగ్య, నాగేశ్వరమ్మ, ఎల్లమ్మ, మరియు గూడూరు, బెలగల్, కోడుమూరు,, కర్నూల్ మండలాల నుండి అంగన్వాడి కార్మికులు పాల్గొన్నారు

## అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ వర్కర్స్ తక్షణమే వేతనాలు పెంచాలి.




మన గళం : విశాఖపట్నం, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ జిల్లా సమావేశం కృపారాని అధ్యక్షతన లేప్రోసి కాలనీలోని, చర్చి నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి %ూ×ుఖజ% రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రనాథ్ గారు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, %య%. లలిత, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ లు పాల్గొని, వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 56,000 అంగన్వాడి సెంటర్లకు సంబంధించి, వేతనాలు పెంచాలని, ఆప్సు ఓకే యాప్ గా చేయాలని, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని, మెనూ బిల్లులు, పెంచాలని చెల్లించాలని,బిల్లులు సకాలంలో చెల్లించాలని, స్టాకులన్నీ నాణ్యమైనవి ఐదో తేదీ లోపల సెంటర్లో చేర్చాలని, ప్రతి నెల అన్ని జిల్లాలకు వేతనాలు సక్రమంగా జమ చేయాలని, లేని పక్షంలో సోదర సంఘాలను కలుపుకొని, మరి ఒక పోరాటానికి సిద్ధమవుతామని, రాష్ట్ర ప్రభుత్వానికి లలితమ్మ తెలియజేశారు. రవీంద్రనాథ్ గారు మాట్లాడుతూ, %ూ×ుఖజ%, 107 సంవత్సరాల చరిత్ర కలిగిన సంఘమని, ఈ సంఘం అప్పటినుండి ఇప్పటిదాకా, కేంద్ర కార్మిక సంఘాల నీటిని కలుపుకొని, అనేక చట్టాలను తెచ్చిందని, ప్రస్తుతం ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, చట్టాలన్నిటిని సవరించి 4 లేబర్ కోర్టులను తెచ్చిందని వీటి రద్దు కోసం ఇప్పటికే అనేక పోరాటాల నిర్వహించామని, వీటన్నిటిని రద్దు చేసేదాకా, పోరాటాలు కొనసాగిస్తామని, కార్మికులకు నష్టం జరిగే పని ఏ ప్రభుత్వాలు చేసిన %ూ×ుఖజ% గా చూస్తూ ఊరుకునేది లేదని, కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్,పెన్షన్, గ్రాడ్యుయేటి, ఇన్సూరెన్స్, మొదలగు సౌకర్యాలు కల్పించేదాకా పోరాటాల కొనసాగిస్తామని రవీంద్రనాథ్ గారు తెలియజేశారు. రమణగారు మాట్లాడుతూ, ఐక్య పోరాటాల ద్వారా, కార్మికుల సమస్యలు పరిష్కారమైతాయని, అనేక పోరాటాలు రుజువు చేశాయని, మొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ అని, ఐక్య పోరాటాల ద్వారా, కార్మికుల సంక్షేమం కోసం,ఏ ఐ టి యు ఎస్ సి నిరంతరం పోరాడుతుందని ప్రస్తుతం వస్తున్నటువంటి, ఫలితాలు 42 రోజుల అంగన్వాడీల సమ్మె ద్వారా సాధించిన వే అని గుర్తు చేశారు. అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ మినీ వర్కర్స్, సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఐక్య పోరాటాల ద్వారా పోరాటాలు చేసి సాధించి తీరుతామని తెలియజేశారు. ఈనెల 8, 9, 10, తేదీలలో దేశవ్యాప్తంగా అంగన్వాడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మంత్రులకు, మెంబర్ అఫ్ పార్లమెంటు సభ్యులకు, వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని, ఆల్ ఇండియా అంగన్వాడీ ఫెడరేషన్ నిర్ణయించిందని, 8,9, 10, తేదీలలో దేశవ్యాప్తంగా వినతి పత్రాలు ఇస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం తక్షణమే వేతనాలు పెంచాలని, లేనిపక్షంలో జాతీయ స్థాయిలో ఐక్య ఉద్యమాలు చేపడతామని రమణ తెలియజేశారు.

## అంకాళమ్మ వారికి విశేష పూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం శ్రీశైలక్షేత్ర గ్రామదేవత అయిన శ్రీ అంకాళమ్మవారికి ఈ రోజు (05.09.2025) ఉదయం అభిషేకం, విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతీ శుక్రవారం రోజున శ్రీఅంకాళమ్మవారికి దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) ఈ విశేషపూజ జరిపించబడుతోంది. ఇందులో భాగంగా శ్రీ అంకాళమ్మవారికి అభిషేకం, విశేష అర్చనలు, పుష్పాలంకరణ, కుంకుమార్చనలు జరిపించబడ్డాయి. కాగా శ్రీశైల క్షేత్రానికి గ్రామదేవతగా చెప్పబడుతున్న అంకాళమ్మ ఆలయం, ప్రధాన ఆలయానికి ఎదురుగాగల రహదారికి చివరలో కుడివైపున ఉత్తరముఖంగా ఉంది. ప్రకృతి శక్తుల యొక్క కళలే గ్రామ దేవతలని దేవీభాగవతంలో చెప్పబడింది. కాగా ఈ ప్రకృతి అంతా ఆదిపరాశక్తి స్వరూపమేనని మన ఆర్షవాఙ్మయం చెబుతోంది. చతుర్భుజాలను కలిగిన ఈ దేవి నాలుగు చేతులలో కుడివైపున క్రింది నుండి పైకి వరుసగా కత్తి, సర్పంలో చుట్టబడిన డమరుకం ఉండగా, ఎడమవైపున పానపాత్ర, త్రిశూలం ఉన్నాయి. కిరీట మకుటం గల ఈ దేవి వస్త్రాలంకురాలై కర్ణాభరణాలను, కంఠాభరణాలను కలిగి ఉంటుంది. కాగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజ జరిపించబడింది. ఆ తరువాత లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. అనంతరం పంచామృతాభిషేకం, హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, పుష్పోదకం, జలముతో విశేష అభిషేకం అర్చనలు నిర్వహించబడ్డాయి.

## కోడుమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి తన స్వగృహం నందు గ్రీవెన్స్ ప్రోగ్రాం

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తమ స్వగృహం నందు ఈరోజు గ్రీవెన్స్ కార్యక్రమం చేపట్టారు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, అభ్యర్థనలు ఎమ్మెల్యే నేరుగా తెలియజేశారు ప్రతి ఒక్కరి ఫిర్యాదును శ్రద్ధగా విని, వెంటనే సంబంధిత అధికారులకు పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలతో నిత్యం మమేకమై, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యలు పరిష్కరించడమే తన ధ్యేయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు హాజరైనారు



## శ్రీశైలంలో కొలువైన మల్లన్న స్వామికి ఊయల సేవ





మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (05.09.2025) సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయల సేవను నిర్వహించనున్నది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడుతుంది. తరువాత చివరగా ఊయలసేవ నిర్వహించబడుతుంది. ఊయల సేవను పురస్కరించుకుని శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చనలు జరిపించబడుతాయి.. అపుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరుగుతుంది.

శనివారం
06 - 09 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## హైప్ పెంచుతున్న హీరోయిన్ పోస్ట్



మన గళం, సినిమా : టాలీవుడ్ యంగ్ హీరోయిన్ చిత్ర శుక్ల 'దక్ష' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మెడికల్ అండ్ సైకలాజికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాలో మంచు లక్ష్మీ ప్రసన్న, సిద్ధిఖీ, కలెక్షన్ కింగ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత మోహన్ బాబు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. డైమండ్ రత్నబాబు అందించిన కథతో తెరకెక్కుతున్న ఈ మూవీకి వంశీ కృష్ణ మల్లా దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో విశ్వంత్, మహేష్, విరేన్, తంబి దొరై, సముద్రఖని, కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని మంచు ఎంటర్టైన్మెంట్స్, శ్రీ లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. అచ్చు రాజమణి సంగీతం అందిస్తోంది. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ సెప్టెంబర్ 12న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ మూవీ మేకర్స్ హీరోయిన్ చిత్ర శుక్ల పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. ఇందులో ఆమె 'మిథిలా' పాత్రలో నటిస్తున్నట్లు వెల్లడించారు. ఇక ఈ విషయాన్ని తెలుపుతూ చిత్ర ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. "మిథిలా ముఖం అమాయకంగా కనిపిస్తుంది. కానీ మీరు తెలుసు అనుకున్న.. ప్రతి దాన్ని బద్దలు కొట్టే రహస్యాలతో ఆమె పాత్ర ఉండబోతుంది. ప్రపంచంలో సున్నితమైన స్వరంతో ఉంటుంది. కానీ ఆమె సైలెన్స్‌ను బలహీనతగా పొరపాటు పడకండి. నియమాలను తిరగరాయడానికి 'దక్ష' మీ ముందుకు వస్తోంది" అనే క్యాప్షన్ జత చేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ ప్రేక్షకుల్లో హైప్ పెంచుతోంది.

## సంయుక్త వెరీ స్పెషల్..!



మన గళం, సినిమా : కన్నడ చిత్ర పరిశ్రమలో తన నటనతో గుర్తింపు పొందిన సంయుక్తా హెురనాడ్.. సినిమాలతో పాటు ప్రాణుల సంక్షేమం కోసం అద్భుతమైన పనులు చేస్తోంది. ఆమె స్థాపించిన 'ప్రాణా యానిమల్ ఫౌండేషన్' ద్వారా 4000 కంటే ఎక్కువ ప్రాణులను రక్షించి మానవత్వాన్ని చాటుతోంది. సంయుక్తా హెురనాడ్ 2007లో 'ఆ దినగలు' సినిమా నుంచి 2024లో వచ్చిన 'మాక్స్' వరకు తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఐతే.. నటన తన జీవితంలో ఒక భాగం మాత్రమే. తన అసలైన అభిరుచి ప్రాణుల సంక్షేమం. ఈ దిశగా ఆమె చేస్తున్న పనులు సామాన్యులకు స్ఫూర్తిదాయకం. ఒకరోజు ఒక కాలవలో చిక్కుకున్న కుక్కపిల్లను చూసింది. ఆ పిల్లను రక్షించి 'గుండా' అని పేరు పెట్టి దత్తత తీసుకుంది. ఐతే.. కొంతకాలానికి అది చనిపోయింది. ఆ ఇన్సిడెంట్ తనలో ప్రాణుల పట్ల బాధ్యతను మరింత బలపరిచింది. 'ప్రాణా యానిమల్ ఫౌండేషన్' స్థాపించేలా ప్రేరేపించింది. సంయుక్త ప్రాణా అనిమల్ ఫౌండేషన్‌ను 2022లో స్థాపించింది. ఈ సంస్థ ప్రధాన లక్ష్యం వీధి ప్రాణులను రక్షించడం, పునరావాసం కల్పించడం, వాటికి ఇళ్లను సమకూర్చడం. బెంగళూరులోని కనకపుర రోడ్డు సమీపంలో ఈ సంస్థ ఒక పిల్లుల పునరావాస, దత్తత కేంద్రాన్ని నడుపుతోంది. వీధిలో తిరిగే, వదిలివేయబడిన పిల్లులకు చికిత్స, శస్త్రచికిత్స అనంతర సంరక్షణ, దత్తత సౌకర్యాలను అందిస్తుంది. ప్రాణా యానిమల్ ఫౌండేషన్ కేంద్రం 2025లో 7వ సీఎంఎస్పీ నేషనల్ అవార్డులలో 'బెస్ట్ యానిమల్ రైట్స్ ఎన్జీఓ'గా గుర్తింపు పొందింది. ఈ ఫౌండేషన్ ద్వారా ఇప్పటివరకు 4000 కంటే ఎక్కువ ప్రాణులను రక్షించింది సంయుక్త.

## రజనీకాంత్ క్లాస్ తీసుకోవడం రైటే

మన గళం, సినిమా : ఇటీవలే చెన్నైలో సూపర్ స్టార్ రజనీకాంత్ ని కలుసుకున్న మంచు మనోజ్ తాను విలన్ గా చేసిన మిరాయ్ ట్రైలర్ ని ప్రత్యేకంగా చూపించారు. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో తిరిగాయి. ఈ సందర్భంగా రజని తనను తిట్టారని, సినిమాలు చేయకుండా ఏం చేస్తున్నావని క్లాస్ పీకారని చెప్పుకొచ్చారు మనోజ్. మోహన్ బాబుతో ఉన్న ఘాఢమైన స్నేహం దృష్ట్యా ఫ్రెండ్ కొడుక్కి ఆ మాత్రం మంచి చెడ్డ చెప్పే హక్కు ఖచ్చితంగా తలైవర్ కు ఉంది. అందులోనూ మిరాయ్ లాంటి గ్రాండియర్ లో భాగమవ్వడం చూశాక ఖచ్చితంగా అలా చెప్పకుండా ఎలా ఉంటారు. ఆ విషయాన్ని మనోజ్ స్వయంగా ఇంటర్వ్యూలో



పంచుకున్నాడు. రజని అన్నారని కాదు కానీ మనోజ్ నిజంగానే కెరీర్ మీద సీరియస్ గా ఫోకస్ పెట్టాలి. భైరవం, మిరాయ్ లో విలన్ గా నటించినా సరే ఇప్పటికీ సోలో హీరోగా తనతో సినిమాలు తీసేందుకు నిర్మాతలు సిద్ధంగా ఉన్నారు. ఇటీవలే ఒక అనౌన్స్ మెంట్ రాగా మరొకటి వచ్చే నెల రెడీ చేస్తున్నారు. మార్కెట్ పరంగా చూసుకుంటే మనోజ్ కు ఎప్పుడో పట్టు తగ్గింది. కానీ ప్రేక్షకుల్లో తన మీద ఉన్న సదభిప్రాయం, యూత్ లో ఉన్న గుర్తింపు అవకాశాలు వచ్చేలా చేస్తోంది. దాన్ని సరైన రీతిలో వాడుకోవడమే మిగిలింది. మిరాయ్ ఫాంటసీ సబ్జెక్టు కాబట్టి విలన్ కోణంలో చాలా పెద్ద స్కోప్ దక్కినట్టు ఇన్ సైడ్ టాక్. మంచు ఫ్యామిలీలో వరసగా సినిమాలు చేస్తున్న వాళ్ళు లేరు. మోహన్ బాబు చాలా సెలెక్టివ్ గా మారిపోయారు. విష్ణు కన్నప్ప కోసం చాలా కష్టపడ్డాడు కానీ ఆశించిన ఫలితం పూర్తి స్థాయిలో దక్కలేదు. కొత్త ప్రాజెక్టు ఇంకా అనౌన్స్ చేయలేదు. లక్ష్మీప్రసన్న సైతం అడపాదడపా తప్ప కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో మనోజ్ కొంచెం స్పీడ్ పెంచాల్సిన అవసరం చాలా ఉంది అసలే టాలీవుడ్ లో విలన్ల కొరత చాలా ఉంది. ఇక్కడి వాళ్ళు సరిపోక బాలీవుడ్ నుంచి భారీ రెమ్యునరేషన్లు ఇచ్చి దింపాల్సి వస్తోంది. మనోజ్ లాంటి వాళ్ళు ఊపందుకుంటే ఆ లోటు కొంతైనా తీరుతుంది. అందుకే రజనీకాంత్ క్లాస్ పీకడం రైటే.

## ఉత్తేజకరమైన అధ్యాయం ప్రారంభమవుతుంది..

మన గళం, సినిమా : టాలీవుడ్ స్టార్ హీరో రాజశేఖర్ కూతురిగా శివాత్మిక ఇండస్ట్రీకి పరిచయం అయింది. 'దొరసాని' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును తెచ్చుకుంది. ఇక ఆ తర్వాత పంచతంత్రం, కల్కి, ఆకాశం, రంగమార్తండ, వంటి మూవీస్ చేసింది. అంతేకాకుండా తమిళంలోనూ నటించి శివాత్మిక అనతి కాలంలోనే ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. ప్రస్తుతం వరుస సినిమాలు అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది. శివాత్మిక త్వరలోనే 'బాంబ్' మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. విశాల్ వెంకట్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో శివాత్మిక రాజశేఖర్, అర్జున్ దాస్ జంటగా నటించారు. దీనిని జెంబ్రియో పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఇందులో కాళి వెంకట్, నాసర్, అభిరామి, సింగంపులి, బాలా శరవణన్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా సెప్టెంబర్ 12న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, శివాత్మిక తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ కొత్త సినిమాను ప్రకటించింది. అంతేకాకుండా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూజా కార్యక్రమాలు కూడా పూర్తైనట్లు వెల్లడిస్తూ ఫొటోలు షేర్ చేసింది. ఈ సినిమాలో శివాత్మిక '35 చిన్న కథ కాదు'తో హిట్ అందుకున్న విశ్వ దేవ్ రాచకొండ జత కట్టబోతున్నారు. అదిత్యమండల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం గోల్డ్ బాక్స్ బ్యానర్‌పై చిరు కూతురు సుస్మిత కొనిదెల నిర్మాణంలో రాబోతున్న 7వ ప్రాజెక్ట్ కావడం విశేషం. 'వరం' వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ త్వరలోనే ప్రారంభం కాబోతుంది. ఈ విషయాన్ని తెలుపుతూ శివాత్మిక త్వరలోనే ఉత్తేజకరమైన అధ్యాయం ప్రారంభమవుతుందని తెలపడంతో నెటిజన్లు ఆమెకు కంగ్రాట్స్ చెబుతున్నారు. అలాగే హిట్ అందుకోవాలని కోరుతున్నారు.



## మరపురాని ప్రయాణం ముగిసింది..



మన గళం, సినిమా :బాలీవుడ్ యంగ్ బ్యూటీ అనన్య పాండే, కార్తీక్ ఆర్యన్ కాంబినేషన్‌లో రాబోతున్న మూవీ 'తు మేరి మైన్ తేరా మైన్ తేరా తుమేరీ'. సమీర్ విద్వాన్స్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను ధర్మా ప్రొడక్షన్ బ్యానర్‌పై కరణ్ జోహీర్, అదార్ పూనవల్లా, షరీన్, భూమిక తివారీ, అపూర్వ మెహతా, నిర్మిస్తున్నారు. ఇందులో నీనా గుప్తా కీలక పాత్రలో కనిపించబోతుంది. ఈ సినిమా భారీ అంచనాల మధ్య వచ్చే ఏడాది వాలెంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 13న థియేటర్స్‌లోకి రాబోతుంది.ఇదిలా ఉంటే.. తాజాగా, అనన్య పాండే ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టింది. 'తు మేరి మైన్ తేరా మైన్ తేరా తుమేరీ' షూటింగ్ పూర్తి అయినట్లు వెల్లడించింది. మరపురాని, సరదాగా నిండిన, సూపర్-ఫాస్ట్ రోలర్-కోస్టర్ రైడ్ 57 రోజుల ప్రయాణం ముగిసింది. మా టీమ్ లేకుండా ఈ ప్రయాణం సాధ్యం అయ్యేది కాదు. నాకు ఇష్టమైన షరీన్ మంత్రి, అరోరా కిషోర్ ఎనర్జీలు ముఖ్యమైనవి. అందుకే కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అదార్ పూర్ణావాలా ఈ ప్రాజెక్ట్‌ను మరింత ప్రత్యేకంగా చేశారు. అద్భుతమైన కోస్టార్‌గా ఉన్నందుకు నా ప్రియమైన కార్తీక్ ఆర్యన్‌కు ధన్యవాదాలు. టిఎంఎంటిలో మీరు చేసిన పాత్రను మరెవరూ చేయలేరు. మీతో కలిసి పనిచేయడం ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుంది. పెద్ద తెరపై వారి మాయాజాలాన్ని చూడటానికి వేచి ఉండండి. కరణ్ శర్మకి ప్రత్యేక ధన్యవాదాలు. సినిమా విడుదలైన తర్వాత అతను అందరి కంటే ఎక్కువ క్రేజ్ సంపాదించుకుంటాడని నేను అనుకుంటున్నాను. మన ప్రపంచాన్ని అవిశ్రాంతంగా సజీవంగా తీసుకువచ్చి, రాత్రి పగలు అని తేడా లేకుండా పని చేసి ప్రతి ఒక్కరికీ థాంక్స్. మీరందరూ నవ్వడానికి, ప్రేమలో పడటానికి సిద్ధంగా ఉండండి. నేను వేచి ఉండలేను. థియేటర్లలో కలుద్దాం" అని రాసుకొచ్చింది. అలాగే సెట్ ఎంజాయ్ చేస్తున్న వీడియోను షేర్ చేసింది.

# ఘనంగా సురవరం సంస్మరణ సభ



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ హాజరయ్యారు. ముందుగా దివంగత సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పుష్పాలు అర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ సీపీఐ నేత దివంగత సురవరం సుధాకర్ రెడ్డితో తనకు మంచి సంబంధాలు ఉండేవని, ఆయన తనను ఎంతో ఆప్యాయతతో పలకరించే వారని వివరించారు. ఒక సాధారణ కార్యకర్త నుంచి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదా వరకు దివంగత సురవరం సుధాకర్ రెడ్డి ఎదిగారని వివరించారు. ఇతర కమ్యూనిస్టు నాయకులతో పోలిస్తే సురవరం సుధాకర్ రెడ్డి ఎంతో సౌమ్యంగా ఉంటారని తెలిపారు. కర్నూల్ లో సురవరం సుధాకర్ రెడ్డి ని గుర్తు చేసేలా ఏదైనా ఏర్పాటు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడించారు. దేశంలో అన్ని రాజకీయ పార్టీల సిద్ధాంతాలు ఒకటేనని, అందులో పని చేసే నాయకుల వ్యక్తిత్వం వల్లే ఆ పార్టీలకు మంచి పేరు వస్తుందని తెలియజేశారు. దివంగత సురవరం సుధాకర్ రెడ్డి సమకాలికుడిగా ఉండటం తనకు మంచి అనుభవంగా చెప్పారు. పార్లమెంటు, అసెంబ్లీలలో మైక్ ఆన్ అవగానే ప్రతిపక్ష అధికార పక్షాల మధ్య తీవ్ర వాగ్వివాదాలు జరుగుతాయని, తరువాత మైక్ ఆఫ్ కాగానే అందరూ ఒకరినొకరు స్నేహితుల పలకరించుకుంటామని చెప్పారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించి అనవసర వివాదాలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. రాజకీయాలలో విమర్శలు కేవలం సిద్ధాంతాల పరంగానే ఉండాలని ఆయన తెలిపారు. ఇక ప్రపంచ రాజకీయాలను పరిశీలిస్తే చైనా ,రష్యాలతో మన దేశం కలవడాన్ని కొందరు విమర్శిస్తున్నారని, అయితే ఇది ప్రపంచ అభివృద్ధి కోసం మాత్రమే జరిగిన కలయిక అన్నది గుర్తించాలన్నారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి మరణం తమ పార్టీకి తీరని లోటని చెప్పారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా సురవరం సుధాకర్ రెడ్డి ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారని తెలియ చేశారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, సీపీఎం నేత, మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్, వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్ రెడ్డి, సీపీఐ నేతలు రామచంద్రయ్య తదితర నాయకులు సురవరం సేవలను గుర్తు చేశారు.

# డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రకు ఘన సన్మానం



- శాలువాతో సన్మానించిన కర్నూలు ఎం.పి.బస్తిపాటి నాగరాజు



(మన గళం,కర్నూలు రూరల్) : ఏ.పి.ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రకు ఘన సన్మానం జరిగింది. శుక్రవారం పంచలింగాల గ్రామంలో ఈ కార్యక్రమం జరిగింది. స్టేట్ డైరెక్టర్ గా నియమితులైన నగరూరు రాఘవేంద్ర మర్యాదపూర్వకంగా కర్నూలు ఎం.పి.బస్తిపాటి నాగరాజును కలిశారు. ఈ నేపథ్యంలో డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రకు శాలువా కప్పి,పుష్పగుచ్ఛాన్ని అందజేసి, ఎం.పి.బస్తిపాటి నాగరాజు అభినందనలు తెలిపారు. నగరూరు రాఘవేంద్ర భాజపా పటిష్టతకు,బలోపేతానికి చేసిన సేవలే తనకు ఈ రాష్ట్ర స్థాయి పదవిని తెచ్చి పెట్టాయని ఎం.పి.ఈ సందర్భంగా చెప్పారు. అంతకు ముందు రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి.వెంకటేష్ ను డైరెక్టర్ నగరూరు రాఘవేంద్ర మర్యదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో పంచలింగాల సర్పంచ్ క్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# సంచలనం సృష్టించిన యుకీ బాంబ్రీ..



మనగళం,యూఎస్ ఓపెన్ టెన్నిస్ గ్రాండ్‌స్లామ్‌లో భారత టెన్నిస్ స్టార్ యుకీ బాంబ్రీ చరిత్ర సృష్టించే దిశగా సాగుతున్నాడు. తొలి గ్రాండ్‌స్లామ్‌పై కన్నేసిన అతను న్యూజిలాండ్ ఆటగాడు మైఖేల్ వీనస్‌తో కలిసి అదరగొడుతున్నాడు. పురుషుల డబుల్స్‌లో ఈ జోడీ తమ కంటే మెరుగైన ర్యాంకర్లను ఓడిస్తూ సంచలనాలు సృష్టిస్తుంది. ఈ క్రమంలోనే సెమీస్‌కు దూసుకెళ్లింది. గురువారం జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో యుకీ-వీనస్ జంట 6-3, 6-7(6-8), 6-3 తేడాతో 11వ సీడ్ నికోలా మెక్టిక్(క్రోయేషియా)-రాజీవ్ రామ్(అమెరికా) జోడీపై విజయం సాధించింది. 2 గంటల 37 నిమిషాలపాటు మ్యాచ్ ఆసక్తికరంగా సాగింది. తొలి సెట్ నెగ్గి యుకీ జోడీ శుభారంభం చేసినప్పటికీ రెండో సెట్‌లో మాత్రం తీవ్రంగా శ్రమించిన ఫలితం దక్కలేదు. ప్రత్యర్థులు టై బ్రేకర్‌లో రెండో సెట్‌ను నెగ్గి స్కోర్లను సమం చేశారు. దీంతో మ్యాచ్ నిర్ణయాత్మక మూడో సెట్‌కు వెళ్లగా అక్కడ మాత్రం యూకీ,వీనస్ సత్తాచాటడంతో మ్యాచ్ సొంతమైంది. యుకీ జోడీ విన్నర్ల(60)తో విరుచుకుపడి ప్రత్యర్థులపై ఆధిపత్యం ప్రదర్శించింది. యుకీ తన కెరీర్‌లో ఓ గ్రాండ్‌స్లామ్‌లో సెమీస్‌కు చేరుకోవడం ఇదే తొలిసారి. సెమీస్‌లో యుకీ, వీనస్ యూకేకు చెందిన నీల్ స్కుప్సీ-జో సాలిస్‌బరీ ద్వయంతో తలపడనుంది. ఉమెన్స్ సింగిల్స్ టైటిల్ ఫేవరెట్ ఇగా స్వైటెక్ పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్‌లో ఈ పోలాండ్ క్రీడాకారిణి ఇంటిదారిపట్టింది. బుధవారం అర్ధరాత్రి జరిగిన మ్యాచ్‌లో ఆమెకు అమెరికా క్రీడాకారిణి అనిసిమోవా షాకిచ్చింది. వరుసగా రెండు సెట్లను 6-4, 6-3తో గెలిచి సెమీస్‌కు చేరుకుంది. స్వైటెక్‌పై పెద్దగా కష్టపడకుండానే గెలిచింది. కేవలం గంటా 36 నిమిషాల్లోనే విజయతీరాలకు చేరింది. స్వైటెక్ 3 డబుల్ ఫాల్ట్స్, 15 అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది. తన కంటే తక్కువ ర్యాంక్ కలిగిన అనిసిమోవాను నిలువరించలేకపోయింది. స్వైటెక్ ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్, వింబుల్డన్ విజేతగా నిలిచింది. మరోవైపు, జపాన్ స్టార్ నవోమి ఒసాకా కూడా సెమీస్‌లో అడుగుపెట్టింది. క్వార్టర్ ఫైనల్‌లో ఆమె4-6, 6-7(3-7) తేడాతో చెక్ రిపబ్లిక్ క్రీడాకారిణి కరోలినా ముచోవాపై విజయం సాధించింది. కుమార్తెకు జన్మనిచ్చిన తర్వాత ఒసాకా గ్రాండ్‌స్లామ్ టోర్నీలో సెమీస్‌కు చేరుకోవడం ఇదే తొలిసారి.

# యూఏఈ బయలుదేరిన కెప్టెన్ సూర్యకుమార్, కోచ్ గంభీర్



మనగళం, యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు ఆసియా కప్ 2025 జరగనున్న విషయం తెలిసిందే. టోర్నీ ప్రారంభానికి ఐదు రోజులు కూడా లేదు. ఇప్పటికే పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ జట్లు యూఏఈలో అడుగుపెట్టాయి. తాజాగా టీమిండియా సైతం యూఏఈకి బయలుదేరింది. అయితే ఈసారి జట్టులా కాకుండా ఆటగాళ్లు వ్యక్తిగతంగా యూఏఈకి పయనం అవుతున్నారు. ఈ మేరకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ .. ముంబై ఎయిర్‌పోర్ట్ నుంచి యూఏఈకి పయనం అయ్యాడు. ఆసియాకప్ 2025 కోసం బీసీసీఐ సెలక్షన్ కమిటీ 15 మంది ఆటగాళ్లతో కూడిన జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ఎంపికయ్యాడు. వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ఉన్నాడు. ఆటగాళ్లంతా తమ తమ స్వస్థలాల నుంచి నేరుగా యూఏఈకి చేరుకోవాల్సి ఉంది. దీంతో గురువారం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, టీమిండియా హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్ యూఏఈ ఫ్లైట్ ఎక్కారు. ఇతర ప్లేయర్లు సైతం బయలుదేరుతున్నారు. సెప్టెంబర్ 5న టీమిండియా ప్లేయర్లంతో తొలి ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొననున్నారు. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్ తర్వాత సుమారు నెలరోజుల పాటు ఆటగాళ్లకు రెస్ట్ దొరికింది. ఇక ఆసియాకప్ నుంచి విరామం లేకుండా మ్యాచ్‌లు ఉన్నాయి. ఆసియాకప్ 2025లో మొత్తం 8 జట్లు పాల్గొంటున్నాయి. టీ20 ఫార్మాట్‌లో ఈ టోర్నీ జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో టీమిండియా బరిలోకి దిగుతోంది. 2023లో వన్డే ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీ ఫైనల్‌లో భారత్.. శ్రీలంకను చిత్తు చేసింది. ఈసారి కూడా టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది.

# మహిళల వన్డే ప్రపంచకప్ జట్టులో మార్పులు



మనగళం, మహిళల వన్డే ప్రపంచకప్ 2025కి ముందు టీమిండియా జట్టులో మార్పు చోటు చేసుకుంది. సెప్టెంబర్ 30 నుంచి భారత్ వేదికగా ఈ మెగా టోర్నీ జరగాల్సి ఉంది. అంతకంటే ముందే ఆస్ట్రేలియాతో టీమిండియా మహిళల జట్టు వన్డే సిరీస్ ఆడనుంది. అయితే ఆసీస్‌తో సిరీస్‌తో పాటు ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన జట్టులో బీసీసీఐ మార్పులు చేసింది. విశాఖపట్నంలో జరిగిన సన్నాహక శిబిరంలో వికెట్ కీపర్ బ్యాటర్ యాస్తికా భాటియా మోకాలికి గాయమైంది. దీంతో ఆమె ఆసీస్‌తో సిరీస్‌తో పాటు వన్డే ప్రపంచకప్‌కు సైతం దూరమైంది. ఈ విషయాన్ని బీసీసీఐ అధికారికంగా గురువారం ప్రకటించింది. ప్రస్తుతం భాటియా.. బీసీసీఐ వైద్య బృందం పర్యవేక్షణలో ఉందని వెల్లడించింది. ఆమె ప్లేసులో ఉమా ఛెత్రిని ఎంపిక చేసినట్లు తెలిపింది. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. సెప్టెంబర్ 30 నుంచి జరగనున్న మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత్.. హర్మన్ ప్రీత్ సారథ్యంలో బరిలోకి దిగనుంది. ప్రపంచకప్ కంటే ముందే భారత్.. ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్.. సెప్టెంబర్ 14, 17, 20 తేదీల్లో జరుగుతుంది. సెప్టెంబర్ 30 నుంచి వన్డే ప్రపంచకప్ కప్ ప్రారంభం కానుంది. నవంబర్ 2న జరిగే ఫైనల్‌తో విజేత ఎవరో తేలిపోనుంది. ఈ టోర్నీలో పాకిస్థాన్ ఆడే మ్యాచ్‌లు మాత్రం శ్రీలంక వేదికగా జరుగుతాయి. ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులో కడపకు చెందిన నల్లపురెడ్డి శ్రీ చరణి.. హైదరాబాద్ ప్లేయర్ అరుంధతి రెడ్డి చోటు దక్కించుకున్నారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310